కాంట్రాక్టర్‌పై విజిలెన్స్ విచారణ

విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో ఉద్యోగులతో విచారణ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

వనపర్తి, మార్చి 28 : జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో ఇటీవల కార్యాలయ ఏవోతోపాటు ఇతర అధికారులపై ఓ విద్యుత్ కాంట్రాక్టర్ చేసిన పద దూషణ, విధులకు కల్గించిన ఆటంకాలపై శుక్రవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు విచారణ చేశారు. విజిలెన్స్ సీఐ మహేశ్వర్‌రావు, ఎస్సై మదన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ బృందం విచారణ జరిపింది. ఎస్ఈ కార్యాలయంలో దాదాపు 40మందితో ఉద్యోగులను విచారించిన అధికారులు 20మందికి పైగా స్టేట్‌మెంట్స్‌ను రికార్డు చేశారు. ఉద్యోగులతోపాటు ఎస్ఈ, పలువురు డీఈలతో కూడా స్టేట్‌మెంట్స్‌ను తీసుకున్నారు. ఇదిలా ఉంటే, ఎస్ఈ కార్యాలయ ఏవో వెంకటరమణతో విద్యుత్ కాంట్రాక్టర్ సాయికుమార్ వివాదం, విధులకు ఆటంకం కల్గించడంపై ఇటీవల పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. దీనిపై స్థానిక సివిల్ పోలీసులతోపాటు విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. కాగా, వివిధ రకాల పేర్లతో కార్యాలయంలో పెద్దఎత్తున రూ.లక్షలాది బిల్లుల పేరుతో దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

గద్వాల, మార్చి 28 : అన్నివర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గద్వాల పట్టణ, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన 40మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కాగాకేటీదొడ్డి, గట్టు, ధరూర్, మల్దకల్ మండలాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి మంజూరైనా 51 సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

ఎన్నికల నిర్వహణకు సూచనలు అందించాలి

●రాష్ట్ర ఎన్నికల సీఈవో సుదర్శన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 28 : రాష్ట్రంలో పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ఎన్నికల సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సీఈవో సుదర్శన్‌రెడ్డి చట్టాల అమలు, శాంతి భద్రతలు , ఓటరు జాబితా సవరణపై అన్నిజిల్లాల ఎన్నికల అధికారులతో వీ డియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీసికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి మాట్లాడుతూ.. గతంలో నిర్వహించిన ఎన్నికల కంటే రానున్న రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు , అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాల అమలుకు , పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు.

కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడు తూ రానున్న రోజుల్లో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు , ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు చేపడతామన్నారు.

ఓటమి భయంతోనే ఎన్నికలకు దూరం

బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

వనపర్తి, మార్చి 28 : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయనందునా ఎన్నికలంటేనే కాంగ్రెస్ వెనక్కి పోతుందన్నారు. సర్పంచుల పదవీ కాలం ముగిసి ఏడాది దాటిపోయిందని, గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా పరిస్థితులున్నాయన్నారు. స్పెషల్ అధికారుల పాలన గ్రామాల్లో అస్తవ్యస్థంగా మారిందని, నిధుల మంజూరు లేకుండా గ్రామాల్లో సమస్యలను ఎలా చక్కబెడతారని వాకిటి ప్రశ్నించారు. పాలక వర్గాలు లేనందునా కేంద్రం ఇచ్చే నిధులు కూడా నిలిచిపోవడంతో తీవ్రమైన ఇక్కట్లు ఎదుర్కొంటున్నారన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వ నిధులను సహితం ఇవ్వడం లేదని, పారిశుధ్య కార్మికులకు 8నెలలుగా జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించడమంటే ఎంత దుర్మార్గంగా కాంగ్రెస్ పాలన ఉందో చెప్పకుండానే అర్థమవుతుందన్నారు. తమకు అధికారం ఉంటే చాలు, గ్రామాలు ఎలా ఉన్న తమకెందుకులే అన్నట్లుగా ప్రభుత్వ వ్యవహారం ఉందన్నారు. అనుభవం లేని పాలనతో ప్రజలను ఇక్కట్లకు గురిచేస్తున్నారని శ్రీధర్ పేర్కొన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడమంతా ఒక బూటకమని, కేంద్రం చేసే రిజర్వేషన్ల ప్రక్రియ పేరు చెప్పి లబ్ధిపొందే ప్రయత్నం తప్ప మరొకటి లేదన్నారు. ధైర్యముంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

హోటల్, షాపులో చోరీ.. నగదు అపహరణ

గోపాల్‌పేట, మార్చి 28 : హోటల్, షాప్‌లో చోరీ జరిగిన ఘటన మండలంలోని బుద్దారం గండి గురుకుల పాఠశాల సమీపంలో చోటు చేసుకున్నది. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం మేరకు...బుద్దారం గ్రామానికి చెందిన కావలి శ్రీను హోటల్, షాప్ నిర్వహిస్తున్నాడు. రోజులాగే గురువారం రాత్రి హోటల్, షాప్ బంద్ చేసి కటుంబ సభ్యులు పడుకున్నారు. గుర్తుతెలియని వక్తులు హోటల్‌లో చొరబడి గుట్టు చప్పుడు కాకుండా క్యాష్‌కౌంటర్‌లో ఉన్న రూ.8చ500లతో పాటు 5లీటర్ల పెట్రోల్ అపహరించుకు వెళ్లారు. తెల్లవారాక చూసుకోగా డబ్బులు, పెట్రోల్ కనబడక పోవడంతో శుక్రవారం బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైకు పై నుంచి పడి వ్యక్తి మృతి

గోపాల్‌పేట, మార్చి 28 : బైకు పై నుంచి పడి దవాఖాలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని నర్సింగాయపల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం మేరకు..గ్రామానికి చెందిన దేవర్ల కిష్టయ్య (80) గురువారం ద్విచక్రవాహనంపై వనపర్తి మండలం శ్రీనివాసపురం గ్రామానికి వెళ్లి వస్తుండగా, వనపర్తి డిగ్రీ కళాశాల వద్ద బైకు అదుపు తప్పి కింద పడిపోయాడు. తలకు బలమైన గాయాలు కావడంతో కుటుంబసభ్యులు చికిత్సకోసం వనపర్తి దవాఖానకు తీసుకెళ్లారు. విషమంగా ఉండడంతో ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడిభార్య ఈదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

CHANGE OF NAME
★I, MOHAMMED NASEERUDDIN (Old), S/o. Mohammed Khaja Minuddin, R/o. 2-47, Vattem Post, Bijinapally, Dist: Nagarkurnool, TS-509 203. Changed My Name as MOHAMMAD NASEERODDIN.
NT-330925

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

స్వయం ఉపాధి యూనిట్‌ను నెలకొల్పాలి

● వనపర్తి కలెక్టర్ ఆదర్శ్‌సురభి

వనపర్తి టౌన్, మార్చి 28 : మహిళా సంఘాల ద్వారా ప్రతి మండలానికి ఓ స్వయంఉపాధి యూనిట్ నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఏపీఎంలతో సమీక్ష నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల స్వయం ఉపాధి సాధికారత కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ మహిళా సంఘాలకు చేయూతనిస్తున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని జిల్లాలోని ప్రతిమండలంలో స్వయంఉపాధి యూనిట్ నెలకొల్పేవిధంగా సంఘాలను ప్రోత్సహించాలని ఏపీఎంలను ఆదేశించారు. పెట్రోల్‌బంక్, గోదాములు, రైతు మిల్లు లేదా మరేదైనా వ్యాపారం మొదలుపెట్టే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. యూనిట్ల ఏర్పాటుకు ముందుకొస్తే జిల్లాయంత్రాంగం తరపున పూర్తి సహకారాలు అందిస్తామని, అవసరమైతే శిక్షణ సైతం ఇప్పిస్తామని చెప్పారు. యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు అత్యధికంగా ఐకేపీ వారికి కేటాయిస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా ఉండేందుకు ఏఈవోల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు శిక్షణలు తప్పనిసరిగా పాల్గొనేవిధంగా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఈసారి మంచి నాణ్యమైన గన్ని బ్యాగులు అందజేస్తామన్నారు. వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వారిలో చనిపోయిన వారిస్థానంలో జీవించి ఉన్న వారి భాగస్వామికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయడంలో అలసత్వం వద్దని ఆదేశించారు. జిల్లాలో 451మంది మరణించిన వృద్ధాప్య పెన్షన్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, గ్రామం వారిగా వారి వివరాలు సేకరించి , మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, భాగస్వామి బ్యాంక్ ఖాతా ఎంపీడీవో కార్యాలయంలో అందిస్తే ఏప్రిల్ 10 లోగా పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని సూచించారు. వచ్చేవిద్యా సంవత్సరానికి పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు మహిళా సంఘాలకు ఆర్డర్లు ఇచ్చామని, ఏ పాఠశాల విద్యార్థులకు ఎవరుబట్టలు కుట్టాలో మ్యాచింగ్ బ్యాచింగ్ పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి కొలతలు తీసుకొని విద్యార్థికి సరిపోయిన విధంగా బట్టలు కుట్టే విధంగా చూడాలని సూచించారు. జూన్2లోగా కనీసం జత యూనిఫాం సిద్ధమయ్యే విధంగా చూడాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ యాదయ్య, పీడీవో డీఆర్డీఊ ఉమాదేవి, డీపీఎం అరుణ్, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

సమీకృత కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

యూజీఐను ఏర్పాటు చేయడం అభినందనీయం

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీవోల)లో యూనియన్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను శుక్రవారం కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణతో కలిసి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ బ్యాంకు ద్వారా ప్రతిరోజూ నగదు, డిజిటల్ లావాదేవీలు అందుబాటులో ఉంటాయని, ఈ అవకాశాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలన్నారు. బ్యాంక్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏవో భానుప్రకాశ్, డీపీఆర్‌వో సీతారాం, ఎల్‌డీఎం కౌశల్ కిశోర్ పాండే, ఏఎల్‌డీఎం సాయి, బ్రాంచ్‌మేనేజర్ సతీశ్, ఇతర బ్యాంకు అధికారులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హత్యకేసులో ఒకరికి జీవితఖైదు

ధరూరు, మార్చి 28 : దళిత మహిళహత్య కేసులో ప్రమేయం వున్న నిందితుడికి ఎస్సీ, ఎస్టీ కోర్టు జీవిత ఖైదు రూ.10వేల జరిమానా విదించినట్లు ఎస్సై కొండశ్రీహరి తెలిపారు. మండలకేంద్రానికి చెందిన మాల బీసమ్మ మృతి కేసులో క్రైమ్ నంబర్ 194/2016, అండర్ సెక్షన్ 320 ఐపీసీ సెక్షన్ 3(2)(వి) ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద మండల కేంద్రానికి చెందిన చాకలి వెంకటన్న తండ్రి పాగుంటన్న (45)పై కేసు నమోదైంది. కేసును మహబుబ్‌నగర్ ఎస్సీ, ఎస్టీ కోర్టులో దర్యాప్తు చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు ప్రాసిక్యూటర్ రాజేశ్వరరావు, ఇన్వెస్టింగ్ అధికారులు విశ్వనాథం ఏఎస్సై ధరూరు, సురేశ్ సీఐపీ గద్వాల, బాలకోటి ఎస్‌డీపీవో గద్వాల, సీడీవోకే నర్సింహులు ఏఎస్సై విచారణ చేసి కేసును చేధించారు. ఈ మేరకు ఫిర్యాదుదారు మాల బీసమ్మ ప్రకారం న్యాయమూర్తి శారదాదేవి నిందితుడికి జీవితఖైదు, రూ.10వేల జరిమాన విధించారు.

పందుల చోరీకి దొంగల యత్నం

పెబ్బేరు, మార్చి 28 : మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున దొంగలు హల్‌చల్ చేశారు. గ్రామ సమీపంలోని పందుల దొడ్డిలోని పందులను చోరీ చేసేందుకు యత్నించారు. కాపలాదారుల చేతులు, కాళ్లు తాళ్లతో కట్టేసి పందులను తీసుకెళ్లబోగా, వారు గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు లేచి రావడంతో దొంగలు పరారయ్యారు. బొలేరో వాహనాన్ని రోడ్డుపై నిలిపి ఉంచి చోరీకి యత్నించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పాన్‌గల్, మార్చి 28 : మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాకు చెందిన గమ్లీ(59) అను గిరిజన మహిళ ఇటీవల పాముకాటు గురై దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు సోమవారం తండాలోని పొలంలో ఉపాధిహామీ పనులకు వెళ్లారని, అనంతరం ఆమెఇంటికి వంట చెరుకుకోసం సమీప ప్రాంతానికి వెళ్లారు. ఈక్రమంలో పాము కాటుకు గురయ్యారు. మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం కర్నూల్ దవాఖానకు తీసికెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. విషయం తెలుసుకున్న గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బాల్యానాయక్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు.

ఆర్టీసీబస్సు, బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

పాన్‌గల్, మార్చి 28 : ఆర్టీసీబస్సు, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో శుక్రవారం వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొల్లాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కొల్లాపూర్ నుంచి వనపర్తికి వస్తుండగా, వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన వడ్డె సంజన్న తన భార్యతో కలిసి పాన్‌గల్ నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. మండలంలోని కేతేపల్లి గ్రామ సమీపంలోకి రాగానే ఆర్టీసీ బస్సు, ద్విచక్రవాహనం ఎరెదుగా వచ్చి ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వడ్డె సంజన్నకు తలకు తీవ్రగాయాలయ్యాయి. 108వాహన సిబ్బంది జిల్లా కేంద్రంలోని ఏరియా దవఖానకు తరలించారు.

సీజ్ చేసిన ఇసుక బహిరంగ వేలం

మదనాపురం, మార్చి 28 : మండలంలోని గోవింద హల్లిలో ఈనెల15వ తేదీన అక్రమంగా నిల్వఉంచిన 39 ట్రాక్టర్ల ఇసుకను ఎస్సై శేఖర్‌రెడ్డి, అధికారుల సమక్షంలో సీజ్‌చేసిన విషయం అందరికి తెలిసిందేనని తాసీల్దార్ అబ్రహంలింకన్ చెప్పారు. క్యూబిక్‌మీటర్ రూ.600 చొ ప్పున ట్రాక్టర్ రూ.1800గా కనీసధర నిర్ణయించినట్లు తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు తాసీల్దార్ కార్యాలయంలో వేలం వేస్తామన్నారు.

అంబులెన్స్‌లో మహిళా సుఖప్రసవం

వీపనగండ్ల, మార్చి 28 : మండలకేంద్రంలోని 108 అంబులెన్స్‌లో పురిటినొప్పులతో మహిళను తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవం జరిగి ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. టెక్నిషియన్ రాము, పైలట్ మైనొద్దీన్ సమాచారం మేరకు.. చిన్నంబావి మండలంలోని వెలటూరుకు చెందిన మల్లేశ్వరికి పురిటి నొప్పులు వచ్చాయి. 108లో వాహనానికి కుటుంబసభ్యులు సమాచారం అందజేశారు. ఈ మేరకు వెలటూరు గ్రామం నుంచి అంబులెన్స్‌లో కాన్పు కోసం వీపనగండ్ల ప్రభుత్వ దవాఖానకు చేర్చేక్రమంలో మార్గమధ్యలోనే సుఖప్రసవం జరిగి పండటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.

ఫోన్లు అప్పగించిన పోలీసులు

ధరూరు, మార్చి 28 : మొబైల్‌ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురు వ్యక్తులకు రికవరి చేసి శుక్రవారం బాధితులకు ఎస్సై కొండ శ్రీహరి అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన ఫోన్లను బాధితులకు స్టేషన్‌కు పిలిపించి అప్పగించినట్లు తెలిపారు.

గోపాల్‌పేటలో..

గోపాల్‌పేట, మార్చి 28 : మండలకేంద్రానికి చెందిన శ్రీను 2023సెప్టెంబర్‌లో సెల్‌ఫోన్ పోగొట్టుకొనడంతో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్‌తో సెల్‌ఫోన్ గుర్తించి, రికవరీ చేసిన సెల్ ఫోన్‌ను శుక్రవారం హెచ్‌సీ దామోదర్‌రెడ్డి బాధితుడికి అప్పగించారు.

మంచినీటి సమస్యను పరిష్కరించరూ..

మంచినీటి సమస్య పరిష్కరించాలని వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అమరచింత, మార్చి 28 : మున్సిపాలిటీ పరిదిలోని పది వార్డులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు వేసవీకాలం ప్రారంభంలోనే తాగేందుకు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కరించాలని మిషన్ భగీరథ ఎస్ఈ కొల్లు వెంకటరమణకు వినతిపత్రం అందజేశామని సీపీఎం మండల కార్యదర్శి గోపి, మండల కమిటీ సభ్యులు రమేశ్, రాజు తెలిపా రు. గురువారం వారు విలేకరులతో మా ట్లాడుతూ.. పక్షం రోజులుగా మం డల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తి రిగి ప్రజాసమస్యలపై సర్వే చేపట్టామన్నారు. మిషన్ భగీరథ పైపులైన్ ఉన్న తాగునీటి సరఫరా కావడం లేదన్నారు. అధికారులు స్పందించి మంచినీటి సమస్యను తీర్చాలని వినతిపత్రాన్ని అందజేశారు.

అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలు

● ప్రిన్సిపల్ సెక్రటరీ, అధికారులకు నోటీసులు

అమరచింత, మార్చి 28 : ఆత్మకూర్ పట్టణంలోని మహాత్మాగాంధీ చౌరస్తాలో ముగ్గురు వ్యక్తులు ప్రధాన రహదారి పక్కనే ఉన్న డ్రైనేజీ స్థలం కబ్జా చేసి మున్సిపల్ అధికారులతో మూడంతస్తుల భవనానికి అనుమతులు పొందిదర్జాగా ఆరంతస్తుల నిర్మాణం చేపట్టారని పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త బసిరెడ్డి సంతోష్‌రెడ్డి హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది పూజిరి శ్రీలేఖ వాదనలను స్వీకరించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజాయ్‌పాల్, జస్టిస్ రేణుకయర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు వనపర్తి కలెక్టర్, ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్లకు శుక్రవారం నోటీసులు జారీ చేశారని శ్రీలేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ పట్టణంలో ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. పట్టణానికి చెందిన విజయ్‌భాస్కర్, రవికుమార్, జయప్రకాశ్ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా బహుల అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని అప్పటి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంతో సంతోష్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో నేడు ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు నోటీసులు జారీ చేశారని తెలిపారు. వారు నెలరోజుల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన, అధికారులు కోర్టుకు సమాధానం చెప్పుకోవాలని తెలిపారు.

రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నిరసనలో రైతుసంఘం నేతలు

వనపర్తి టౌన్, మార్చి 28 : రైతులపై పంజాబ్ పోలీసుల అణచివేత సరైనది కాదని, పెట్టిన కేసులు ఎత్తివేయాలని రైతుసంఘం రాష్ట్ర నాయకుడు ఎండీ జబ్బార్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో పంజాబ్‌లో రైతులపై పోలీసుల లాఠీచార్జి, అక్రమ అరెస్టుల కునిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) సమన్వయ కమిటీ పిలుపుమేరకు నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా జబ్బార్ మాట్లాడుతూ.. పంజాబ్ ప్రభుత్వం, కేం ద్ర ప్రభుత్వం, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి, జిల్లా నాయకులు బాలస్వామి, రైతులు వెంకటయ్య, నాగయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

వేలం లేనట్లే..?

వడ్డేపల్లి, మార్చి 28 : వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఏటా జరిగే వేలం ఈ సంవత్సరం జరగనట్లేనని తెలిసింది. 2025-26 తై బజారు, గొర్రెల సంత వేలం కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన ఇచ్చినప్పటికీ ఎవ్వరూ ముందుకు రాలేదు, ఈనెల 25వ తేదీన మొదట ప్రకటించారు, మర లా 31వ తేదీ ప్రకటించారు కాగా దరఖా స్తు చేసుకోవడానికి ఎవ్వరూ ముందుకు రా కపోవడంతో వేలం ఉంటుందా.. లేదా.. అ ని సందిగ్ధం నెలకొన్నది. ఈ విషయమై కమిషనర్ రాజయ్యను వివరణ కోరగా ఎవ్వరూ దరఖాస్తు చేసుకోవడానికి ముందుకు రానందున మున్సిపాలిటీ సిబ్బంది వారే తైబజారు, గొర్రెల సంత తదితర పన్నులు వసూలు చేస్తారని ఆయన పేర్కొన్నారు.

సొసైటీ అభివృద్ధికి సహకరించాలి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న అధికారులు, ముస్లింలు

పెద్దమందడి, మార్చి 28 : సింగిల్‌విండో సొసైటీ అభివృద్ధికి రైతులు సహకరించాలని సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగిల్‌విండో సొసైటీ ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకొని సొసైటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. రుణాలు రెన్యువల్ చేసుకోవడం ద్వారా వడ్డీ తక్కువ పడుతుందని చెప్పారు. దీర్ఘకాల రుణాలు తీసుకున్న వారు కూడా సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాజాప్రకాశ్‌రెడ్డి, నరేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాంరెడ్డి, రామ్‌సింగ్‌నాయక్, సీఈవో జగదీశ్వర్‌రెడ్డి, ఉన్నారు.

ఆస్తిపన్ను బకాయిలపై 90శాతం రాయితీ

కొత్తకోట, మార్చి 28 : జీవోనెంబర్ 154 ద్వారా ప్రవేశ పెట్టిన వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సైదయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఆస్తిపన్ను బకాయిలపై విధించిన వడ్డీపై 90శాతం రాయితీ కల్పించామని తెలిపారు. గడువు మార్చి 31వ తేదీ వరకు అవకాశం ఉన్నదన్నారు.

ఆరోగ్యపరీక్షలతో వయస్సు నిర్ధారణ

మద్దకల్, మార్చి 28 : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, ఆయాలకు ఆరోగ్య పరీక్షల ద్వారా రిటైర్మెంట్ ప్రకటించిందని సీడీపీవో హేమలత అన్నారు. శుక్రవారం రైతువేదికలో అంగన్‌వాడీ సెక్టార్ సమావేశాన్ని సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నాగరాణి, వాసంతి, బ్లాక్ కోఆర్డినేటర్ శశికళ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ముస్లింలు

అలంపూర్, మార్చి 28 : రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ప్రభుత్వం తరపున అలంపూర్ పట్టణంలో సబ్సి మండీ మసీదులో ఇఫ్త